రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఒకరిచే రక్తదానం మరొకరికి ప్రాణదానంగా మారుతుందని జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి పినపరాల వంశీ అన్నారు. శనివారం పట్టణంలోని గోవిందపురం కాలనీకి చెందిన ఒక మహిళకు డెలివరీ సమయంలో రక్తం అవసరమైనట్టు డాక్టర్ చెప్పాడని ఆ మహిళ కుటుంబసభ్యులు తమ ట్రస్టుసభ్యులను సంప్రదించగా లింగగిరి గ్రామానికి చెందిన బ్లడ్ డోనర్ పల్లె అనిల్‌తో మాట్లాడు రక్తదానం చేయించారు. అత్యవసర సమయంలో రక్తదానం స్వచ్ఛందంగా చేయడానికి వస్తున్న యువతకు జన చైతన్య ట్రస్ట్ తరపున అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 16 ఏప్రిల్ 2023



ధాన్యం కొనుగోళ్ల పై కంట్రోల్ రూం ఏర్పాటు



- డి.ఎస్. ఓ కార్యాలయం లో కంట్రోల్ రూం ప్రారంభించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు
- ట్యాబ్ ఆపరేటర్లకు శిక్షణాకార్యక్రమం

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి శనివారంకలెక్టరేట్ లోని జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కర్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూం నంబర్ 9963407064 కు ఫోన్ చేసి ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించి సమస్యలు తెలుప వచ్చని తెలిపారు.కొనుగోలు కేంద్రాల లో, రైస్ మిల్లులు యందు కాని ఎటువంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూం నెంబర్‌కు ఫోన్ చేసి తెలిపిన వెంటనే సమస్యను నమోదు చేసుకొని సంబంధిత అధికారి దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం చేయ నున్నట్లు వెల్లడించారు. కంట్రోల్ రూం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పని చేస్తుందని,కంట్రోల్ రూం లో పౌర సరఫరాల శాఖ, వ్యవ సాయ శాఖ,సహకార శాఖ,జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ సిబ్బంది ఉంటారని తెలిపారు.జిల్లాలో పీఏసీఎస్ ద్వారా 151, ఐకేపీ.ద్వారా 121 మొత్తం 272 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు గాను ఇప్పటికే ఐకేపీ82 , పీఏసీఎస్55,మొత్తం 137 కొనుగోలు కేంద్రాలు కొనుగోళ్ల ప్రారంభించి, ట్యాబ్ ఎంట్రీలు కూడా ఆన్ లైన్ లో నమోదుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు కూడా వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోళ్ల కు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ యాసంగి సీజన్ నందు 8 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొను గోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు, 272 కొనుగోలు కేంద్రాలకు 109 రైస్ మిల్లులు ట్యాగింగ్ చేసినట్లు, కొనుగోళ్ల కు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీ ఆన్ లైన్ లో ఓపీఎంఎస్ ద్వారా చేయటానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ట్యాబ్ ఆపరేటర్లకు శిక్షణాకార్యక్రమం

పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ట్యాబ్ ఆపరేటర్ లకు ట్యాబ్ ఎంట్రీ లు నమోదు పై జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ కొనుగోళ్ల కు సంబంధించి రైతు వారీగా ట్యాబ్ ఎంట్రీ లు ఆన్ లైన్ ఓపీఎంఎస్ లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డి యం.నాగేశ్వర్ రావు, వ్యవ సాయ శాఖ జేడీ సుచరిత, మార్కటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా మేడేను పండుగలాగా జరపాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ మేడే ఉత్సవాలను పండుగలాగా జరపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆ పార్టీకార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మీద, కార్మికుల మీద, వ్యవసాయ కూలీల మీద, రైతుల మీద, యువజన, విద్యార్థి, మహిళల మీద అనేక రకాల మతోన్మాద ముసుగులో దాడులు జరుగుతున్నాయన్నారు. సెక్యులర్ భారతదేశంలో మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల మధ్య చీలికలను ప్రేరేపిస్తూ అల్లర్లకు తెరలేపుతున్నారని వారు అన్నారు. గోరక్షక దళాల పేరుతో దళితుల మీద, మైనార్టీల మీద దాడులు బీజేపీ ప్రభుత్వ హయాంలో పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో మహిళల మీద దాడులు లెక్కలేనన్ని జరుగుతున్నాయని వారు అన్నారు. ప్రజా ప్రయోజనకర విధానాలను పక్కకు పెట్టి దేశ ప్రజల మీద మతోన్మాదం ముసుగులో దాడులు చేయడం అల్లర్లను ప్రేరేపించడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది కార్మికులు బలిదానం చేసి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసుకున్న మేడే ఉత్సవాలను ఒక పండుగలాగా కుటుంబం అంతా కలిసి జరుపుకోవాలని కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థి, యువజనలు, మహిళలు సమైక్యంగా మేడే ఉత్సవాలను బీజేపీమతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ,బొడ్డుపల్లి వెంకటేష్, జెల్లల పెంటయ్య, ఎండి పాషా, గుంటోజు శ్రీనివాసచారి, గుండు వెంకటనర్సు, దొడ యాదిరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ,బోలగాని జయరాములు, రాచకొండ రాములమ్మ, ఎంఎ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, అవ్వారు రామేశ్వరి లు పాల్గొన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రమాదపు అంచుల్లో ఉన్న రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శనివారం స్థానిక కేఎస్ఎం కళాశాల విద్యార్థులు ముఖాముఖి నిర్వహించారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నిజంగా అమలవ ుతుందా... దేశానికి మూల స్తంభాలైన రాజ్యాంగం ప్రజాస్వామ్యం పరిస్థితి ఏమిటి... 15 ఏండ్ల కాలంలో ఎమ్మెల్యేగా ఉండి మిర్యాలగూడ ఏ విధంగా అభివృద్ధి చేశారనే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు.అధికారం కోసం మనుషుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ అభివృద్ధిని మరిచి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అందరికీ పని ఉపాధి ఉండడానికి ఇల్లు, తినటానికి తిండి,కట్టుకోవడానికి బట్ట కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుం దన్నారు.సమాజసేవలో దేశాభివృద్ధిలో విద్యార్థి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో రాజనీతి ఉపన్యాసకులు సునంధ, కళాశాల విద్యార్థులు రాము, కుమార్, జశ్వంత్ సాయి,రాము,సాయి,అమర్ సమద్ తదితరులు పాల్గొన్నారు.



నిండుకుండలా వ్యవసాయ మార్కెట్

- 70వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ
- కొనుగోలు కాక రైతుల ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ ధాన్యం రాసులతో నిండు కుండలా మారింది. మార్కెట్‌లో శనివారం నాటికి సూమరు 70వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉంది.20రోజులకు పైగా ధాన్యం మార్కెట్‌కు వస్తున్నప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ కొనుగోలు ప్రారంభం కాలేదు.దీంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.

బస్తాలు, ట్యాబులు అందక ముందుకు సాగని అమ్మకాలు

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కు సమీప గ్రామాల రైతులు 20రోజులుగా ధాన్యం తెస్తున్నారు.ప్రభుత్వం నిబంధనల మేరకు తేమ శాతం కలిగి ఉండేందుకు మార్కెట్‌లో ధాన్యం ఆరబోసి ఉంచారు.వ్యవసాయం అధికారులు తేమశాతం నమోదు చేసుకున్నారు.పలువురు రైతులకు 15 శాతం నుంచి 17వరకు నమోదైంది.కానీ ఇప్పటికి బస్తాలు అందుబాటులో లేవు. రైతుల వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన ట్యాబులు సైతం సిబ్బందికి చేరలేదు.దీంతో రోజుల తరబడిగా రైతులు మార్కెట్‌లోనే పడిగాపులు కాస్తున్నారు. ఈ నెల 11న ధాన్యం కొనుగోలు ప్రారంభించిన పీఏసీఎస్ కేంద్రాల హడావుడి పేపర్లకే పరిమితమైంది.

మిల్లులకు కేటాయింపులపై స్పష్టత కరవు

ప్రాథమిక సంఘాలు, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలిస్తారు. కాగా మిల్లర్ల నుంచి బియ్యం పాత బకాయిలు ఇంకా క్లియర్ కాలేదు.పెద్ద సంఖ్యలో మిల్లుల నుంచి సివిల్ సప్లై బియ్యం రికవరీ చేయాల్సి ఉంది.ఈ క్రమంలో ప్రభుత్వం కొన్ని మిల్లులను బ్లాక్ లిస్ట్‌లో ఉంచింది.రబీలో ఏ మిల్లుకు ఎంత కోటా అనేది ఇంకా నిర్ధారణ కానట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రైతులు రోజుల తరబడిగా మార్కెట్‌లోనే నిరీక్షణ చేస్తున్నారు.ఇదిలా ఉంటే ట్యాబ్‌లో రైతుల వివరాలు నమోదు చేసే సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాల్సి ఉన్నట్లు సమాచారం. ముందస్తు ప్రణాళిక లేని అధికారుల తీరుతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.అకాల వర్షం కురిస్తే ధాన్యం నీటి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



20 రోజులుగా నిరీక్షణ

వీరమళ్ళ శ్రీధర్‌గౌడ్, దొండవారిగూడెం

మాది మండలంలోని దొండవారిగూడెం. 20రోజుల కింద కోతలు కోసి ధాన్యాన్ని అరబెట్టేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చా.ఈ నెల 11న కొనుగోలు ప్రారంభించిన అధికారులు ఒక్క గింజ కూడా కొనలేదు.అడిగితే బస్తాలు లేవు.. ట్యాబ్‌లు రాలేదంటున్నారు. వర్షం కురుస్తుందోనని ఆందోళనగా ఉంది.

15 రోజుల కింద 300బస్తాల ధాన్యం తెచ్చా


రమావత్ పాండు, ఐలాపురం.

నేను 15రోజుల కింద 300బస్తాల ధాన్యం తీసుకొని మార్కెట్‌కు తెచ్చా.15శాతం తేమ ఉన్నప్పటికీ ధాన్యం కొనడం లేదు.అడిగితే బస్తాలు లేవు..ట్యాబ్‌లు లేవని సమాధానం చెబుతున్నారు.దీంతో ఇక్కడే పడిగాపులు కాస్తున్న. వర్షం వస్తే పరిస్థితి ఏందో అర్థం కావడం లేదు.

సోమవారం నుంచి కొనుగోలు ప్రారంభం

మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం సీఈఓ- లచ్చయ్య

రైతులు నిబంధనల మేరకు 17శాతం మయిచ్చర్ ఉండేలా ధాన్యం ఆరబోయాలి.ధాన్యం కొనుగోలుకు అవసరమైన బస్తాలు,కాంటాలు సిద్ధం చేశాం.మిల్లులకు ధాన్యం అలాట్‌మెంట్‌లు సమాచారం అందింది.రైతుల వివరాల నమోదుకు సంబంధించి సిబ్బందికి నల్గొండలో ఓపీఎం శిక్షణ జరుగుతుంది.సోమవారం నుంచి కొనుగోలు ప్రారంభిస్తాం.



అగ్ని ప్రమాదాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ -నకిరేకల్

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నకిరేకల్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ప్రాణ, ఆస్తి రక్షణ చేసుకోవాలో ప్రజలకు అగ్ని మాపక కేంద్ర అధికారి ఆర్ .బీముడు, సిబ్బంది వివరించారు.ఈ కార్యక్రమంలో పీ జయరాజు, నాగరాజు, నగేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -మాడుగులపల్లి

మండలంలోని ఇందుగుల గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ నక్క శేఖర్. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వేములపల్లి జేరిపోతుల రాములు గౌడ్, సర్పంచ్ ఎర్ర కన్నయ్య, సిఈఓ సైదులు, రాజు, దుర్గయ్య, ఎల్లయ్య గౌడ్, దామోదర్రెడ్డి , నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం

రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ



నవతెలంగాణ - నల్లగొండ

బీఆర్ఎస్ మునుగోడు ఎన్నికల సందర్భంగా గౌడ ఆత్మీయ సమ్మేళనంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని చలో ప్రగతి భవన్ కార్యక్రమం చేపడతామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి.రమణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పానగల్లులో కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా సమావేశం కొండ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో వేలాదిమంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో 25 తీర్మానాలు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు. ఆ తర్వాత మునుగోడు ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడుతూ మేము పెట్టిన కొన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ద్విచక్ర వాహనాలు ఇస్తామన్నారు. గీతన్న బందు, గీతన్న బీమా, 10 రోజులలో ఎక్స్ గ్రేషియా, సొసైటీలకు లిక్కర్ షాపులు ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధం కావాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని వృత్తిలో ప్రమాదాలు జరగకుండా మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల భూములకు ధరలు విపరీతంగా పెరగడంతో భూ యజమానులు తాటి ఈత చెట్లు తొలగిస్తున్నారని అన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఉపాధి కలగాలంటే శాశ్వత పరిష్కారం చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్ కల్పించడం, నీరా ,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పడమే మార్గమన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు వికలాంగులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రెండు సంవత్సరాలైనా రాలేదని వారికి సంబంధించి 10 కోట్ల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు విడుదల చేసి తాడి కార్పొరేషన్ కు ఇవ్వాలని తద్వారా సేఫ్టీ మోకులు ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. గీత కార్మికుల పెన్షన్ 5వేలకు ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ యువతి యువకులకు ఉపాధి కలిగించేందుకు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టాలన్నారు.నల్గొండ జిల్లా కార్యదర్శి చౌగానీ సీతారాములు మాట్లాడుతూ జిల్లాలో గీత వృతి చేసే వాళ్ళందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన వారికి కోరిన చోట సొసైటీలకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగుల్ల అచ్చాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య, రాచకొండ వెంకట్, చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూపతి శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, కొప్పుల అంజయ్య, కార్యదర్శి పొడిసేటి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ -మునుగోడు

ఉపాధి హామీ కూలీల సమస్యలపై ఏప్రిల్ 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో ఆఫీసుల ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య కూలీలకు పిలుపునిచ్చారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ ఎండలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పనికి తగ్గ కూలి అందడం లేదని, పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజు కూలి రూ.600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతేడాది చాపల చెరువు లో పని చేసిన కూలీలకు ఇప్పటివరకు వేతనాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పనిముట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఉపాధి పని దినాలు 200 రోజుల వరకు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 17, 18 తేదీలలో ఎంపీడీవో ఆఫీసుల ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జీఎస్పిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, మండల కార్యదర్శి శివర్ల మహేష్, నాయకులు కూతురు నర్సిరెడ్డి, గోలి అరుణ, అందే జేయమ్మ, ఎర్ర పార్వతమ్మ, నూరు మహమ్మద్, రంజాన్ బీ, దాసరి ఎల్లమ్మ, వంటపాక పార్వతమ్మ, దాసరి రాములు, ఉప్పరి యాదయ్య, మదర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ- నకిరేకల్



సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన మిర్యాల సత్యమ్మకు రెండు లక్షలు, మండలంలోని ఒగోడు గ్రామానికి చెందిన అబ్బగోని శైలజకు రెండున్నర లక్షలు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో కార్పొరేట్ వైద్యం చేయించుకున్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మాదా నగేష్ గౌడ్, అబ్బ గోని శ్రీనివాస్, పి. సదానందం పాల్గొన్నారు.

మా బలం,బలగం గులాబీదండే

నవతెలంగాణ-చింతపల్లి



ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం రాష్ట్రంలో ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, మాబలం, బలగం గులాబీదండేనని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ స్పష్టం చేశారు.శనివారం చింతపల్లి మండలకేంద్రంలో సాయిసుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ శ్రేణుల త్యాగం తోటే ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన నిధులు నేరుగా లబ్దిదారులకు చేరుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం పరుగులు పెట్టడమే గులాబీ శ్రేణులకు ఆ స్థైర్యాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.గులాబీ శ్రేణుల త్యాగం ఉద్యమం తోటే మొదలైందని అది ఇప్పటికీ కొనసాగుతుందని ఆయన కొనియాడారు. మా బలం ...మా బలగం మొత్తం గులాబీ సైన్యమే నన్నారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపుస్తున్నాయన్నారు. బీజేపేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులను కేంద్ర ప్రభుత్వం తమ స్వార్ధ రాజకీయాల కోసం ఏవిధంగా ఉపయోగించుకుంటున్నాడో ప్రజలకు తెలియజేయాలని కోరారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,రైతు బంధు మండలఅధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గోపిడి కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి విజమూరి రవి,బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,మైనారిటీ అధ్యక్షులు చాంద్‌పాషా,మహిళా అధ్యక్షురాలు సుమతిరెడ్డి,బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,బీఆర్ఎస్ నాయకులు నట్వ గిరిధర్, మాస భాస్కర్,బాదేపల్లి పులిరాజు,ఉడుత ఆక్రంయాదవ్,కుంభం శ్రీశైలం, పూల యాదయ్య, కేశగోని రవీందర్, చింతకుంట్ల విజయ్, దండేటికార్‌ప్రసాద్, నిరంజన్,ఖాళిద్, ఆంజనేయులు, మురళి,తదితరులు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో 2024 లో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని,కార్యకర్తలు అధైర్యపడొద్దని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 21వ తేదీ నుండి కొండమల్లేపల్లి మండలంలోని గుంటిమడుగు గ్రామం నుంచి హాత్ సే హాత్ జూడో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2024 ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గంలో పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రమేష్‌నాయక్, డి.శ్రీధర్‌రెడ్డి, టీపీసీసీ చైర్మెన్ విజయేందర్‌రెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు సిరాజ్‌ఖాన్, మండలప్రెసిడెంట్ వి.వీఎస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నాయిని మాధవరెడ్డి, సర్పంచులు గడ్డం శ్రీరాములు, రాకేష్‌నాయక్, కొర్ర లచ్చీరాంనాయక్, బి.రుద్రమ్మ, శ్రీను, ఎంపీటీసీలు జగన్‌నాయక్, ఆర్.రాజునాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షిద్దాం..చదివిద్దాం

నవతెలంగాణ-పెద్దవూర

ఆడపిల్లల ను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఐసీడీఎస్ చలకుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ గౌసియాభేగం అన్నారు. శనివారం మండలపరిధిలోని కుంకుడుచెట్టుతండాలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు.విద్యార్థినులకు అవగాహన కల్పించారు.హక్కుల ఆరోగ్యం,సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికను అన్ని రంగాల్లో నడిపించాలన్నారు. హుందాగా జీవించడానికి, తన హక్కుల గురించి తెలుసుకోవడానికి, బాలికను రక్షించి, చదివించడం తల్లిదండ్రులు తమ కర్తవ్యంగా ఎంచుకోవాలని తెలిపారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని వసతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రభుత్వం ప్రభుత్వాస్పత్రుల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి మెరుగైన వైద్యం అందజేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి మంగళవారం జరిగే 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని మహిళలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, ఎంపీటీసీలు రేవతి పరంధాములు, జ్యోతి, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎం వీరమ్మ, స్టాఫ్‌నర్సు సుజాత, నాయకులు ఉరుగొండ రాధాకృష్ణ, గంగారపు శ్రీను, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐపై చర్య తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మునగాల

తనపై అకారణంగా చేసుకున్న మునగాల ఎస్‌ఐ లోకేష్‌పై చర్య తీసుకోవాలని కొక్కిరేణి ఎంపీటీసీ ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి కోరారు.ఈ మేరకు శనివారం సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగిందన్నారు.ప్రోటోకాల్ ప్రకారం నేను అక్కడికి వెళ్ళి కళాకారులతో మాట్లాడుతున్నానని తెలిపారు.నువ్వు కాంగ్రెస్ కదా ఇక్కడికి ఎందుకొచ్చావని ఎస్‌ఐ తనను ప్రశ్నించారని ఆరోపించారు. ఎంపీటీసీని అని తెలిపినా పట్టించుకోకుండా విచక్షణారహితంగా తన మొహంపై పిడిగుద్దులు గుద్దాడని చెప్పారు.దీంతో కన్నుకు తీవ్ర గాయమైందని వాపోయాడు.అంతటితో ఆగకుండా తనపై చేయి చేసుకున్నాడని తెలిపారు.తనపై దాడి చేసి గాయపరిచిన ఎస్‌ఐపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.



నసీరుద్దీన్ సేవలు చిరస్మరణీయం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎండి.నజరుద్దీన్ మృతిపట్ల రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు.సూర్యాపేటకు చెందిన నజరుద్దీన్ శనివారం ఉదయం 5 గంటలకు తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మంత్రి నజరుద్దీన్ నివాసగృహానికి చేరుకుని సంతాపం ప్రకటించారు.ఆయన పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్, బీఆర్‌ఎస్ నేతలు సయ్యద్‌సలీమ్, తాహేర్, కౌన్సిలర్ జహీర్,కో-అప్షన్ సభ్యులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తప్పకుండా అందజేయాలి

- డీఎంహెచ్‌ఓ కోటాచలం

నవతెలంగాణ-అర్వపల్లి



ఉపాధి హామీ కూలీలకు,ఐకేపీ సెంటర్లలో హమాలీలకు, రైతులకు తప్పకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేయాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం ఆదేశించారు.శనివారం ఆయన మండలంలోని జాజిరెడ్డిగూడెం ఉప ఆరోగ్య సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సెంటర్‌లో గల మందులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వైద్య, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ డూస్ ఉన్న చిన్నపిల్లలకు టీకాలు అందజేయాలని,గర్భిణులంతా ప్రభుత్వాస్పత్రుల్లో డెలివరీ అయ్యేలా అవగాహన కల్పించా లన్నారు. వైద్య సేవలను అందించాల న్నారు.ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలో 122 పల్లెదవాఖానలు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశామన్నారు .వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సైదమ్మ, ఎంపీహెచ్‌ఓ శకుంతల, ఆశాలు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



చివ్వెంల :రైతులను రాజును చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, తహసీల్దార్ రంగారావు అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా వివిధ గ్రామాలలో సెర్ప్ ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిదులు ప్రారంభించారు. పలు కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి,పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సైదులు, సీఈఓ శ్యాంసుందర్‌రెడ్డి,రౌతునర్సింహారావు, గోవిందరెడ్డి, ఉట్కూరి సైదులు,సర్పంచులు బోడపట్ల సునీత, భూక్యా రాజ్యలక్ష్మినాగునాయక్, దొంగరి కోటేశ్వరరావు, బికారి, కలకొండ కరుణ, ఎంపీటీసీ సుశీల, సాగర్, డైరెక్టర్ శ్రీను,కృష్ణారెడ్డి, మహేందర్,వీరన్న,మహిళా సంఘం సభ్యులు, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట మండలపరిధిలోని కాసరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జనారోగ్య సమితి సమావేశం నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని గ్రామాలలో నిర్వహిస్తున్న ఆరోగ్యసేవలను, విస్తృతంగా ప్రజలకు తెలియజేయడానికి, అన్ని గ్రామాలలో స్వచ్ఛత పరిశుభ్రతపైన అవగాహన కల్పించాలన్నారు.జీవనశైలి వ్యాధుల పట్ల అవగాహన పెంచడం కోసం, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం, ఆరోగ్య సర్వే నిర్వహణ అంశాలను వీహెచ్‌ఎస్‌ఎన్సీల ద్వారా ఏబీ-హెచ్‌డబ్ల్యూసీ విస్తృతపర్చాలన్నారు.స్త్రీలు, రైతుసంఘాలతో ఆరోగ్య సంబంధ చర్చ జరిపి, వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని, పరిష్కారాలు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో శ్రీనివాసరావు, ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్రవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గారెడ్డి, ఎంపీటీసీ బంటు నాగమ్మ , సర్పంచ్ కొల్లు రేణుక,ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగమణి, ప్రాథమికఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 391 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Miryalaguda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Gotte Ramaiah, S/o. Saidaiah, Age about 50 years, Occ: Business, R/o. H.No. 3-82, Tripuraram Village & Mandal, Nalgonda District.
2. Ramavath Gangya, S/o. Parshya, Age about 46 years, Occ: Junior Asst,R/o. H.No. 5-75, Water Tank ,Thanda, Nandhipahad, Miryalaguda Town, Nalgonda District.
3. Gotte Venkateswarlu, S/o. Saidulu, Age about 39 years, Occ: Business, R/o. H.No. 1-42, Regulagadda Village, Nidamanoor Mandal, Nalgonda District.
4. Gotte Giri, S/o. Saidulu, Age about 44 years, Occ: Business, R/o. H.No. 1-42, Regulagadda Village, Nidamanoor Mandal, Nalgonda District.
5. Kanduri Jithendar, S/o. Narasimhulu, Age about 49 years, Occ: Junior Assistant, R/o. H.No. 4-224, Sagar Road, Tripuraram Village & Madnal, Nalgonda District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TMGT01P Ticket No.29 Which was sanctioned bearing Vide PSC No. 67/2018 dated on 29-03-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 3,07,600-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 392 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Miryalaguda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Kunchakuri Chandra Mohan, S/o. Shankaraiah, Age about 47 years, Occ: Teacher, R/o. H.No. 18-1373, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda District.
2. Gollavelli Sathish, S/o. Babu Rao, Age about 30 years, Occ: Teacher, R/o. Plot No. 172, Bapujinagar, Miryalaguda Town, Nalgonda District.
3. Dunaboyina Venkata Ramana, S/o. Venkateswara Rao, Age about 33 years, Occ: Teacher,R/o. H.No. 18-1375, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda District.
4. Shaik Sayyad Miya, S/o. Imam Ali, Age about 43 years, Occ: Teacher, R/o. H.No. 3-86, Rajavaram Village, Thirumalagiri Mandal, Nalgonda District.
5. Gudepu Venkateswarlu, S/o. Guravaiah, Age about 43 years, Occ: Teacher, R/o. H.No. 18-317/24/A, Burugudda Village, Huzurnagar Mandal, Suryapet District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TMGT01P Ticket No.17 Which was sanctioned bearing Vide PSC No. 67/2018 dated on 29-03-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 2,39,192-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 393 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Yadadri Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant
AND
1. Ambati Sathya Lakshmi, W/o. Anjaiah, Age about 64 years, Occ: Pension Holder, R/o. H.No. 3-86, Kondagadapa Village, Mothkur Mandal, Yadadri Bhongir District.
2. Ambati Raghu, S/o. Anjaiah, Age about 38 years, Occ: Lineman, R/o.H.No. 3-86, Kondagadapa Village, Mothkur Mandal, Yadadri Bhongir District.
3. Puppala Srinivas, S/o. Venkataiah, Age about 35 years, Occ: Constable SPF, R/o. H.No. 1-94, Parsaipally Village, Arvapally Mandal, Nalgonda District.
4. Boddepally Appala Nayudu, S/o. Srirama Murthy, Age about 43 years, Occ: Lineman, R/o. H.No.3-25, Rajaka Veedhi, Burja Guttavalli, Srikakulam District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TYDM02H Ticket No.14 Which was sanctioned bearing prior sanction order No. 58/2019 on 28-02-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 19,097-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.**, in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 394 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Yadadri Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant
AND
1. Sattu Anantha, W/o. Shekar, Age about 48 years, Occ: House Wife, R/o. H.No. 2-3-31, Ashoknagar, Rajakawada, Nalgonda Town & District.
2. Sattu Anil Kumar, S/o. Shekar, Age about 28 years, Occ: Attender, R/o. H.No. 2-3-31, Ashoknagar, Jama Majid, Nalgonda Town & District.
3. Aitharaju Bhargav, S/o. Venkateshwarlu, Age about 32 years, Occ: Police Constable, R/o. H.No. 2-3-88/C, Ashoknagar, Nalgonda Town & District.
4. Sattu Sathish, S/o. Yadagiri, Age about 35 years, Occ: Police Constable, R/o. H.No. 2-3-11, Ashoknagar, Jama Majid, Nalgonda Town & District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TYDT07F Ticket No.29 Which was sanctioned bearing prior sanction order No. 373/2017 on 22-09-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 31,702-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

ఆత్మీయ సమ్మేళనమా..? ప్రలోభ పన్నాగమా..?

- సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆత్మీయ సమ్మేళనం ముసుగులో అధికార పార్టీ పసందైన విందు భోజనం వడ్డించి ప్రజలను ప్రలోభ పెట్టే పన్నాగం పన్నిందని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు విమర్శిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టి నాలుగేండ్లు పూర్తయినా పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు.పట్టణంలో 7 వేల మంది రెండు పడక గదుల ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 560 మందికి కేటాయించామని చేతులు దులిపేసుకొన్న అధికారులు నెలరోజులు కావస్తున్నా ఇంతవరకు లబ్దిదారుల లిస్ట్ బయట పెట్టలేదని విమర్శించారు.పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డ్ వల్ల దుర్గంధం వ్యాపించి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. స్థానికులు చేపట్టిన ఆందోళనను పోలీసులతో బెదిరించి అణచివేశారే కానీ సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు.పలుసమస్యలతో సతమాత మౌతున్న ప్రజలను ఆత్మీయసమావేశం పేరిట విందుభోజనాలు పెట్టి దృష్టి మళ్ళించి ప్రలోభపెట్టే మోసపూరిత ప్రయత్నాలను మానుకొని సమస్యల పరిష్కారానికి పునుకోవాలని అధికార పార్టీ నేతలకు హితవు పలికారు.

చలివేంద్రాలతో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం



నవతెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వివిధ పనుల నిమిత్తం జిల్లాకేంద్రానికి విచ్చేయుచున్న ప్రజలకు దాహార్తిని తీర్చడం అభినంద నీయమని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి అన్నారు.శనివారం స్థానిక కోర్టు చౌరస్తా వద్ద సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మొరిశెట్టి సోమయ్య విజయలక్ష్మీల జ్ఞాపకార్థం బాటసారులకు పులిహోర, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏడేండ్లుగా కోర్టు చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినంద నీయమన్నారు. సమాజ సేవలో స్వచ్ఛందసంస్థలు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా సుమన్ యువసేన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాహేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తియాదవ్, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణ్‌రావు, సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న, గోపారపురాజు, బోనగిరి విజయకుమార్, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, గుండా సునీత, బెజవాడ వెంకటేష్, రేవంత్, సత్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌లకు మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాలుగేండ్ల ప్రోబిహిషన్ పూర్తవగా ఇంకో నాలుగేండ్ల సర్వీసు కలిపి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సతీష్, విజయ్, సంజయ్, కృష్ణవేణి, శివ, శ్రవణ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పాలకవర్గం విఫలం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కరించడంలో పాలకవర్గం అధికారులు విఫలమయ్యారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు విమర్శించారు.శనివారం ఇంటింటికి ప్రచారంలో భాగంగా మటన్ మార్కెట్, పొట్టి శ్రీరాములసెంటర్, గాంధీపార్క్ ప్రాంతాలలో ప్రచార నిర్వహించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాత బస్టాండ్‌లో ప్రయాణికులకు నిలువనీడ లేదని, మిషన్ భగీరథ ట్యాంక్‌లు, నల్లా కనెక్షన్లు కేవలం అలంకారప్రాయంగానే మిగిలాయని నీరు మాత్రం రావడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రమేష్, కొప్పోజు సూర్యనారాయణ ,జడవెంకన్న, సోమగాని కృష్ణ, పి.వాసుదేవరావు, రమేష్,జక్కుల శ్రీను, సుందరి, పద్మ, సత్యవతి, గోపబోయిన వెంకటేశ్వర్లు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలి



సూర్యాపేట:అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడవచ్చని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాస్ అన్నారు.ఫైర్ సర్వీస్ వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి జోహార్లు అర్పించడం,వారి ఆత్మశాంతికి ప్రార్థించడం,అగ్ని ప్రమాదాలు జరుగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ,ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే సమీప ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు వెంటనే 101కు డయల్ చేయాలన్నారు.అనంతరం జిల్లాకేంద్రంలోని పాతబస్టాండ్, కల్నల్ చౌరస్తాలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి,కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎల్‌ఎఫ్‌కె లింగయ్య,ఎఫ్‌ఎంజీ శ్రీనివాసరావు,హెచ్‌జీడీఓపీ ఎస్‌కె.యాకుబ్, హెచ్‌జీ సత్యనారాయణ,ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 396 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet-2 Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Devaragatla Mallikarjun, S/o. Lingaiah, Age about 33 years, Occ: Pvt Employee, R/o.H.No.3-70, Khaseempet, Chivemla, Durajpally, Suryapet District.
2. Vanaparthi Mahesh, S/o. Ramulu, Age about 28 years, Occ: Police Constable-3827,R/o. H.No.7-90, Endlakotaiahgudem Village, Nidamanoor Mandal,, Garidepally Mandal, Suryapet District.
3. Sandyala Vidyasagar, S/o. Venkateshwarlu, Age about 45 years, Occ:Business, R/o. H.No.7-8-111/2-1-97/A, Srinagar Colony ,Pangal Road, Suryapet Town & District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSUT06F Ticket No.04 Which was sanctioned bearing Vide PSC No. 484/2017 dated on 01-12-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 13,042-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 397 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet-2 Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Vangara Nagasastry, S/o. Shiva Sharma, Age about 30 years, Occ: Jr.Asst in Prohibition & Excise, R/o H.No. 1-20/4/11 Ashok Nagar Kodad Town, Suryapet District
2. Pidamarthy Narsinga Rao, S/o. Venkataiah, Age about 45 years, Occ: Constable in Prohibition & Excise,O/o. District Prohibition & Excise Office, Suryapet Town & District
3. Mohammed Riyaz Ahmed , S/o. Imthiyaz Ahmed , Age about 33 years, Occ:Jr.Asst in Prohibition & Excise, O/o. District Prohibition & Excise Office, Suryapet Town & District
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSUT08F Ticket No.42 Which was sanctioned bearing Vide PSC No. 250/2018 dated on 24-09-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 52,880-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 398 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Yadadri Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant
AND
1. Maminla Venugopal, S/o. Laxmaiah, Age about 36 years, Occ: Pvt Employee., R/o. H.No. 5-50, Wangapally Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir Ditrict.
2. Maminlla Kumara Swamy, S/o. Yadagiri, Age about 42 years, Occ: Electrical Signal Maintainer, R/o. H.No. 5-60, Adarshanagar Colony, Wangapally Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir Ditrict.
3. Dama Satish, S/o. Dayanand, Age about 32 years, Occ: Pvt Employee, R/o. H.No.6-187, Pochampally Road, Bibinagar, Yadadri Bhongir District.
4. Thammadi Srinivas, S/o. Siddaiah, Age about 49 years, Occ: Grade-2 Worker, R/o. H.No.5-12/1, Near ZPHS School, Wangapally, Yadagirigutta, Yadadri Bhongir District.
...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TYDT08F Ticket No.49 Which was sanctioned bearing prior sanction order No. 527/2017 on 30-12-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 35,276-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. **24-04-2023 At 11-00 A.M.,** in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 395 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet-2 Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pitchaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Arukala Sreenu, S/o. Basavaiah, Age above 47 years, Occ: Teacher, R/o.H.No. 15-46, VT Colony, Nakrekal Town, Nalgonda District.
2. Konda Parasu Ramulu, S/o. Chandraiah, Age above 42 years, Occ: Teacher, R/o. Plot No.84, Jahnavi Town Ship, Pillalamarri Village, Suryapet Mandal & District.
మండలంలోని కొలనుపాక గ్రామంలో అతి ప్రాచీన దేవాలయాలు అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు గంగపురం కిషన్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రాష్ట్ర నాయకులు సుధా గాని హరి శంకర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృషి చేయాలని తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీసర ఔటర్ రింగ్ రోడ్డు నుండి గుమ్మల రావడం మీదుగా తుర్కపల్లి యాదగిరిగుట్ట ఆలేరు కొలనుపాక తదితర ప్రాంతాల మీదుగా పెంబర్తి వరకు టెంపుల్ కారిడార్ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేయాలని కోరారు. అందుకు కిషన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి డీటెయిల్ రిపోర్ట్ చెప్పించుకుని రోడ్డు నిర్మాణ మంజూరు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాసు, కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ,నాయకులు కొలను చంద్రశేఖర్ రెడ్డి ,తిరుమల కృష్ణ ,శత్రు నాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గ్రాసం అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో శనివారం ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు వివిఎస్‌కేసీజీఎఫ్ గోల్డెన్ పాలకుర్తి గాయత్రి, రంగ ప్రకాష్ దంపతుల పెండ్లిరోజు సందర్భంగా పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న గోశాలకు మాజీ అధ్యక్షులు చీకటిమల్ల రాములు బంధుమిత్రుల సహకారంతో పదివేల విలువగల గడ్డిని అందజేశారు. బిల్డింగ్ కమిటీ చైర్మెన్ వాసవి క్లబ్ బిల్డింగ్ కమిటీ చైర్మెన్ మార్త వెంకటేశం వారి ఆర్థిక సహకారంతో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు అయితరాములు, జోన్ చైర్మెన్ మంచాల ప్రభాకర్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, మంచాల బుషికేష్ , నూనె వెంకటేశ్వర్లు, బెల్దె వెంకన్న , పాలకుర్తి వేణుమాధవ్, చీకటిమల్ల రాములు, గాదె శ్రీనివాస్ ,రావుల శ్రీధర్, జంగాల హనుమంతరావు, భాస్కర్, చెన్న మహేష్, పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ- ఆలేరురూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషనరీ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అవుట్ సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని శనివారం స్థానిక ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ కార్యదర్శులను రెగ్యులర్ చేయనివో ఏప్రిల్ 28 2023 నుండి రాష్ట్ర కమిటీ నిర్ణయం వరకు సమ్మె చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. అందుకే వినతి పత్రం అందజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్, మల్లేష్ ,కనకరాజు, శ్రీకాంత్ రెడ్డి ,సర్వర్ నాయక్ ,ఇందిరా, స్వప్న ,శ్రీలత ,మీరా తదితరులు పాల్గొన్నారు..

రెండో విడత పంపిణీ కోసం

లబ్దిదారులు వాటా ధనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం లబ్దిదారులు తమ వాటా ధనం చెల్లించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గొర్రెల కొనుగోలుకు సంబంధించి ఏర్పాటు చేసిన మండల టీముల అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి మండల టీములో మండల స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ ఉంటారన్నారు. రెండవ విడత గొర్రెల



పంపిణీకి సంబంధించి 15,390 మంది లబ్దిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో ఇప్పటివరకు 1509 మంది ఆన్లైన్ ద్వారా తమ వాటా ధనాన్ని చెల్లించడం జరిగిందని, మిగతా వారి నుండి కూడా వాటా ధనం చెల్లించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే సోమవారం నుండి రైతు వేదికలలో లబ్దిదారులకు వాటా ధనంపై, గొర్రెల సంరక్షణ పట్ల, ఇన్సూరెన్స్ తదితర అంశాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. లబ్దిదారునికి తన వాటా ధనం కింద 43,750 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని, తద్వారా ఒక యూనిట్ కింద 21 గొర్రెలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, సహాయ సంచాలకులు డాక్టర్ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చెక్క బాలకృష్ణ (48) గుండెపోటుతో శనివారం ఉదయం మరణించారు. చెక్క బాలకృష్ణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి కి గురయ్యారు. బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పాల్గొనే బాలకృష్ణ శుక్రవారం జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కూడా హైదరాబాద్ కు పార్టీ శ్రేణులను తరలించారు. ఉత్సాహంగా అందరితో కలివిడిగా ఉండే బాలకృష్ణ శనివారం ఉదయం గుండెపోటు రావడంతో వైద్య చికిత్స నిమిత్తం చౌటుప్పల్ తరలిస్తుండగా మృతి చెందారు. మృతుడు సాక్షరభారతి కోఆర్డినేటర్ గా పనిచేసి గ్రామంలో యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేశారు. దళిత కుటుంబంలో జన్మించిన బాలకృష్ణ దళిత ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. అకాల మరణంతో దళిత నాయకులు, గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. బాలకృష్ణ మృతి పట్ల వారి కుటుంబానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు ప్రజలందరికీ చల్లని నీళ్లను అందజేశారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాంజల కళా సత్యనారాయణ, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి, సింగ్రెడ్డి మల్లేశ్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భువనేశ్వరి మాత 11వ వార్షికోత్సవ వేడుకలు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక పచ్చల కట్ట సోమేశ్వరాలయం లో మంచాల రవీందర్ మంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మ వారికి అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచుకంటి హరి, ఆలయ కమిటీ చైర్మెన్ కాలేరు లక్ష్మణ్, ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ వీఆర్ఓ మృతి

నవతెలంగాణ - అడ్డగూడూర్

మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో గతంలో వీఆర్ఓగా విధులు నిర్వహించి, ప్రస్తుతం గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న మల్లేశం గుండె పోటుతో మరణించారు. శనివారం మండల వీఆర్ఏల సంఘం తరుపున రాష్ట్ర వీఆర్ఏ హక్కుల సాధన సమితి కో కన్వీనర్ దాసరి వీరన్న వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో సంఘం మండల అధ్యక్షులు మేకల యాదగిరి, ఉపాధ్యక్షులు బందెల విరస్వామి,కోశాధికారి చిత్తలూరి స్వామి, వెంకన్న, నరసింహ, చంద్రమౌళి, మహేష్ ఉన్నారు.

యువజన జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణ

నవతెలంగాణ- వలిగొండరూరల్

తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా మండల పరిధిలోని గోల్నేపల్లి గ్రామానికి చెందిన గండికోట హరికృష్ణను నియమిస్తూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న వడ్డెర్ల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఆలకుంట్ల కృష్ణ, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శివరాత్రి లక్ష్మమ్మ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచ్ ధర్నా

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను,పార్టీ కార్యకర్తలను తరలించే జాబితాలో తన పేరు చేర్చకుండా అవమానపరిచిన ఎంపీడీవో,తహసీల్దార్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నారాయణపురం గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి తన అనుచరులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో ఆఫీసు సూపరెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ తెలంగాణ బిక్షం గుండమల్ల సతీష్, కిలోమీటర్ల ప్రభాకర్ కల్లెట్ల నరసింహ జక్కలి యాదయ్య ఉప్పల రాజయ్య చిలువేరు అంజయ్య చిలువేరు శంకర్, కట్ట గాలిబు, అంతటి ఇస్తారు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లా న్యాయ సేవా అధికారిక సంస్థ భువనగిరి, బీబీనగర్ ఎయిమ్స్, భువనగిరి న్యాయవాదుల సంఘం, రోటరీ క్లబ్, హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో ఆరోగ్యం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని (జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు) జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బాల భాస్కర్ రావు, (జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి) ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటమ్ రాజు, డా. అశ్విని కుమార్ సిపిఆర్ సిస్టమ్ ద్వారా గుండె పోటు వచ్చిన వ్యక్తిని ఏవిధంగా కాపాడాలి అనే అంశంపై శిక్షణ ఇచ్చారు.సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వాహకులు వాసుదేవ రెడ్డి , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వర రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగరం అంజయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారి శ్రీనివాస రావు, కార్యదర్శి కర్నె నరసింగరావులు, డా. అనిల్ కుమార్ రెడ్డి, డా. ప్రశాంతి, డా. మూల్యాంక, డా. అశ్విన్ కుమార్, డా. మురళీమోహన్, ఎయిమ్స్ వైద్యశాల డా.ఆ. భార్గవ్ రామ్, డా. కావ్యశ్రీ, డా. సంకల్ప, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ జి శంకర్, భువనగిరి న్యాయవాదుల సంఘం కార్యదర్శి ఎ రాజశేఖర్ రెడ్డి, సభ్యులు , న్యాయవాదులు, కక్షిదారులు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఇంటింటికి సీపీఐ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై తలపెట్టిన ఇంటింటికి సీపీఐ కార్యక్రమం శనివారం రెండవ రోజు మండలంలోని బొమ్మాయిపల్లిలో ప్రారంభమై అనంతారం, హన్మాపురం, మన్నె వారి పంపు, వడపర్తి, తుక్కాపురం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, నమాత్ పల్లి, నందనం, నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లి, అనాజీపురం గ్రామాలలో మోడీ పరిపాలన పై సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడారు. ఈ ప్రచార యాత్రలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్త్రాపుల అభిలాష్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, పట్టణ నాయకులు చింతల పెంటయ్య, ఇన్సఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె షర్ఫుద్దీన్, నాయకులు బద్దం వెంకటరెడ్డి, దండు శాంతమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

రాజాపేట మండలం గ్రామానికి చెందిన గొట్టిపాముల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000/- రూ అంద చేయడం జరిగింది. అదేవిధంగా రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన చెన్నూరి ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి వీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పౌండేషన్ సభ్యులు %వీుజ% ఎర్రోళ్ల స్వరూప బాబు ,గ్రామశాఖ అధ్యక్షులు వగల బిక్షపతి, చిమ్మి సత్యనారాయణ, నర్సింహులు , సోమరాజు, బాలరాజు, సంజీవ , మహేష్ , రాములు , యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ కృష్ణ , గోడిశెల శ్రీకాంత్ , నగేష్ , రమేష్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం దేవాలయాలకే చెందాలని వినతి

నవతెలంగాణ- అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో శివాలయం, ఎల్లమ్మగుడి, దుర్గమ్మగుడి పాపమ్మగుడి ఒకే ప్రాంతంలో ఉన్నాయి అక్కడ ఉన్న స్థలం దేవాలయాలకే చెందాలని శనివారం సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ రైతులతో కలసి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, గుడికి స్థలం విరాళం ఇచ్చిన రైతులు ,గ్రామస్తులు తధితరులు పాల్గొన్నారు.

ఫ్రిడ్జ్ ఆర్టీసీ ది...
మంచినీరు కొంపల్లి సుదేష్‌వి

నవతెలంగాణ -రామన్నపేట



వేసవికాలం అయినందున ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి టిఎస్ఆర్టిసి యాదగిరిగుట్ట డిపో అధికారులు ఫ్రిజ్‌ను ఏర్పాటు చేయగా కొంపెల్లి ఈశ్వరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొంపెల్లి సుదేష్ మంచినీటిని అందిస్తున్న ఈ చలివేంద్రాన్ని ప్రయాణికులకు అంకితం ఇచ్చారు. చల్లని నీటిని సేవిస్తూ ప్రయాణికులు డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపుల యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

వాలీబాల్ అందజేసిన ఎస్సై నర్సింహ

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామ యువతకు మునిపంపుల గ్రామ వాస్తవ్యులు హయత్ నగర్ ఎస్ ఐ గంటేపాక నర్సింహ



వాలీబాల్ ను సమకూర్చగా యువజన నాయకుడు మెట్టు శ్రవణ్ వాలీబాల్ ను యువతకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరటి రమేష్, కూనూరు వెంకటేష్, ఏర్పుల ప్రవీణ్, గోగు వెంకటేష్, గోగు నవీన్, కూనూరు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ -బీబీనగర్

మండల కేంద్రంతో పాటు మండల పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు వైద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ మండల ఏఈ కే.మనోహర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, 11 కేవీ పిడర్స్‌లో చెట్లు కట్టింగ్‌తో పాటు లైన్ మెయింటెనెన్స్ పని నిమిత్తం సరఫరాల లో అంతరాయం కలుగునని తెలియజేశారు, కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు.

ఇఫ్తార్ విందులో గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని మసీదులో శనివారం సాయంత్రం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో డిసిసి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాకిర్తి రాజిరెడ్డి డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి ఆర్యాలరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మధుసూదన్ రెడ్డి, తిరుమలేష్, తిరుపతిరెడ్డి ,జస్వంత్, బిక్షపతి, నవీన్ గుర్రం నరసింహులు, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

నెమ్మాదిని విమర్శించే హక్కు బీజేపీకి లేదు



నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం)ను, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లును విమర్శించే నైతిక అర్హత బీజేపీ నాయకులకు ఆ పార్టీ నాయకుడు చల్లమల్ల నర్సింహకు లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి పేర్కొన్నారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన సభలో భారత రాజ్యాంగంపై బీజేపీలో,ఆ పార్టీ దేశ, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు పదేపదే ఇష్టం వచ్చినట్లు చేస్తున్న విమర్శలు, రాజ్యాంగంపై చేస్తున్న దాడులను ఆ సభలో పేర్కొనడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు.బీజేపీ నాయకులు ప్రతిరోజు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొస్తామని చెప్పడం నిజం కాదా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు వ్యాఖ్యలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.అంబేద్కర్ మీద ఆయన రాసిన రాజ్యాంగంపై మీకు గౌరవం ఉంటే దేశంలో ప్రతిరోజు దళితులపై, ముస్లిం మైనార్టీలపై, క్రిస్టియన్ల పై దాడులు ,దౌర్జన్యాలు ఎందుకు జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించే గొంతులను, మేధావులను, జర్నలిస్టులను హత్యలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఏవిధంగా గౌరవించినట్లని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ఇద్దరికి తీవ్రగాయాలు, మరో 15 మందికి స్వల్పగాయాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా ఇద్దరికి తీవ్రగాయాలు కాగా మరో 15 మందికి స్వల్పగాయాలైన సంఘటన పట్టణంలో లింగగిరి రోడ్డు నందు సాంగు శీను ఇంటి సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది.ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..బీహార్ రాష్ట్రానికి చెందిన 18 మంది కూలీలు పట్టణానికి చెందిన చల్లా లక్ష్మీనారాయణ మేస్త్రి వద్ద హమాలీలుగా పనిచేస్తున్నారు.శనివారం ఉదయం రామలక్ష్మీపురంలోని ఓ రైతు ధాన్యం కాంటా వేయటానికి లింగగిరి రోడ్డు నందు గల టీఎస్ 29 టీవీ 4648 నెంబర్ గల టాటాఏసీ ట్రాలీ ఆటోలో కూలీలు ఎక్కుతుండగా అదే సమయంలో లింగగిరి రోడ్డు వైపు నుండి హుజూర్నగర్ పట్టణానికి వస్తున్న టీఎస్07 టీఎఫ్ 81 39 నెంబర్ గల లారీ డ్రైవర్ నూకపంగు సురేష్ మద్యం



మత్తులో లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ ఢీకొట్టాడు.ఈ ఘటనలో ఎండి గుల్జార్ అలం(35) అక్కడికక్కడే మృతి చెందాడు.సఫిక్ ఓబ్లా, రాజకపూర్, మోసం ఫరోద్, తన్వీర్, డబ్లు్య, రోహిత్, సోను, మంజీరా, చందన్‌కుమార్,విహార్ సింగ్, సంపత్, మంజీరాలకు గాయాలయ్యాయి.మృతుని బావ ఎస్‌కె.గయాసుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా రూ. 20లక్షలు చెల్లించాలి

- దండంపల్లి సరోజ

నవతెలంగాణ- నల్గొండ రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు 20 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు . శనివారం నల్గొండ మండలం కొత్తపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల అనుగునంగా రోజు కూలీ 600 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వలన పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కార్మికులను దురం చేస్తున్న మోడి కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఉపాధి హామీ కూలీలు మెట్లు, శేకర్, యాదయ్య, పెరిక శంకర్, లింగమ్మ నరసమ్మ , పూలమ్మ , లింగయ్య వెంకటమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-డిండి

మండల సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ మాధవరం సునీత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ అధికారి గిరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నాసిరకంగా సీసీ రోడ్లు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో సీసీరోడ్డు, ముగురు కాలువలు నిర్మాణం చేపడుతుంది. రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టులు చేసుకుంటామని చెప్పి నిధులు మంజూరు చేయించుకుని పర్సంటేజ్ లకు ఇతరులకు పనులు ఇవ్వడంతో నాణ్యత లేకుండా పనులు పూర్తిగా లోపించి పోతున్నాయి. ప్రజా ప్రతినిధులు అధికారులకు కుమ్మక్కై పర్సంటేజ్ లకే పరిమితమై పనులు జరుగుతున్న సమయంలో పర్యవేక్షణ లేకుండా ఎలాంటి నాణ్యత లేకుండా పనులు పూర్తి చేసినా కూడా ఎంబిలు చేస్తున్నారు.. చిట్యాల మున్సిపాలిటీ పరిధి విషయానికి వస్తే టి యుఎఫ్ఐడిసి కింద రూ.3కోట్లు నిధులు మంజూరు చేసి ప్రతి వార్డులోనూ సీసీ రోడ్లు వేయడానికి నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతోచేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించడంలేదు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



ఏఈ వివరణ

ఏఈ ని వివరణ కోరగా మున్సిపాలిటీ నిధులు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. నిధులు మొత్తం ఒక్కడే కాంట్రాక్టర్ చేస్తున్నాడు. నాణ్యత లేదనే విషయం నా దృష్టికి రాలేదు.

కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలి

16 నుంచి సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార పాదయాత్ర

సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ- నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై ఈనెల 16నుంచి మే 14వరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రచార, పాదయాత్ర, బైక్ ర్యాలీలు ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని వారి వైఫల్యం ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కొమ్ముగాస్తు ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని ఆరోపించారు. దేశ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా మతోన్మాద రాజకీయాల ద్వారా అధికారాన్ని కాపాడుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదీ జలాల్లో దక్కాల్సిన వాటాను తేల్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్న విమర్శించారు. విభజన చట్టాలలో ఉన్న హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వ విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 16వ తేదీ నుండి డిండి మండలకేంద్రం నుంచి దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా, ప్రచార యాత్ర,,ఈనెల 20నుంచి చౌటుప్పల్ నుంచి మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలియజేశారు. సిపిఐ చేపట్టిన ప్రచార పాదయాత్రలో ప్రజలు రైతులు కార్మికులు, మహిళలు విద్యార్థి యువకులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండల కేంద్రంలో బలహీన వర్గాల (కొత్త) కాలనీ బంటు గూడెం, పురగిరి క్షత్రియ(పేరుక) వాడలలో బీర్ల ఫౌండేషన్, చైర్మన్ టీపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్లా ఐలయ్యసహకారంతో వాటర్ క్యాన్లు శనివారం పంపిణీ చేయడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి ఫౌండేషన్ ద్వారా పేదలకు నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసినారని ఈ సందర్భంగా కొనియాడారు..ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మంచాల వీరేశం, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ,బిక్షపతి, భాను, నర్సింలు గోలన స్వామి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులర్ చేయకుంటే సమ్మెకు వెళ్తాం

నవతెలంగాణ-పాలకవీడు

తమను ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయకుంటే ఈనెల 28 నుంచి సమ్మె బాట పడతామని జూనియర్పంచాయతీ కార్యదర్శులు స్పష్టం చేశారు.శనివారం పాలకీడు మండలకేంద్రంలో ఎంపీడీవో వెంకటా చారికి వినతిపత్రం అందజేశారు.జూనియర్ కార్యదర్శులు ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.గ్రామపంచాయతీ అభివృద్ధిలో తాము అందిస్తున్న సేవలను గుర్తించి సీఎం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక మంలో మండల పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరేందర్, వినయ్, రవిచంద్ర,అనూష, బ్రహ్మాచారి, నాగుల్ మీరా, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాగుడికి వాటర్ట్యాంక్, నల్లాలు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం తిరుమల హిల్స్లో ఉన్న సాయిబాబాగుడిలో భక్తులకు వాటర్ట్యాంకు, నల్లాలు లేక ఇబ్బంది పడడం చూసి భక్తుల సౌకర్యార్థం వెంటనే ఆ క్లబ్ ఆధ్వర్యంలో దాత రాపాక వీరయ్య ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్, నల్లాలను వెంటనే అందజేశారు. వారికి లయన్స్ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్గౌడ్, కార్యదర్శి అయితశ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్కుమార్, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, గుండాభాస్కర్, కాకి వెంకట్రెడ్డి, కృష్ణమాచారి, సంతోష్, బత్తుల శ్రీధర్, బొడ్డుసుందర్, పద్మారెడ్డి, సోమేశ్, ఆలయపూజారి కిరణ్, రాపాక సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ ప్రచారయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-డిండి

ఏప్రిల్ 16 నుండి మే 3 వరకు నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి లిఫ్ట్ను పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గంకు సాగునీరు అందించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16 నుండి బైక్ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రజాభవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోని వివిధ రంగాలలో అన్యాయాలు జరుగుతున్నాయని, దేశ సమైక్యత, సమగ్రతలకు లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.సోమవారం ఈ బైక్యాత్ర డిండి మండలకేంద్రంలో ప్రారంభమై ఎడ్లగడ్డతండా, కోల్తండా, నగారదుబ్బతండా, కొత్తతండా, తవకలాపూర్, నీలబండతండా, హచ్చుతండా, హోజ్యతండా, జాల్తండా, కిందిశేషాయికుంట, మీదిశేషాయికుంట, చెరుకుపల్లి గ్రామాల్లో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు తూంబుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీందర్శర్మ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ విధానాలతో టాక్స్ ప్రాక్టీషనర్సు ఇబ్బందులు

- తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అధ్యక్షులు నగేష్ రంగి

నవతెలంగాణ- నార్కట్పల్లి

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రోజుకు విధానాన్ని మార్చడం వల్ల టాక్స్ ప్రాక్టీషనర్సు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అధ్యక్షులు నగేష్ రంగి అన్నారు శనివారం. నార్కట్ పల్లి మండల కేంద్రంలో నల్గొండ టాక్స్ ప్రాక్టీషనర్ అధ్యక్షులు ఓరిగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో వక్తలు పలు సూచనలు చేశారు దేశంలో చిరు వ్యాపారులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిమితిని 20 లక్షలు నుండి 40 లక్షల వరకు పెంచినప్పటికీ తెలంగాణలో మాత్రం 20 లక్షల వరకు పరిమితి ఉందని దేశంలో 28 రాష్ట్రా మాదిరిగా తెలంగాణలో కూడా 40 లక్షల వరకు పరిమితిని పెంచి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా జీఎస్టీ అమలైన తర్వాత ప్రభుత్వం రోజుకు విధానాన్ని మార్చడం వల్ల టాక్స్ ప్రాక్టీషనర్సు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి ఇబ్బందులను అధిగమించేందుకు నార్కట్ పల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి సెమినార్లో నగేష్ రంగి తో పాటు జీఎస్టీ అనేక రంగాలలో నిష్ణాతులైన సుబ్బారావు సెమినార్లో వర్క్స్ కాంట్రాక్ట్ పద్ధతిపై జీఎస్టీని ఎలా అమలు చేయాలో విధించాలో సంపూర్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ జాయింట్ కమిషనర్ పీవీ సుబ్బారావు రాష్ట్ర సెక్రెటరీ సిద్ధంశెట్టి శ్రీనివాస్ ,కోశాధికారి నెమ్మని సోమేశ్వర్ ,నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ గుప్తా, ఉపాధ్యక్షులు మాదగాని స్వామి, సెక్రెటరీ లలితా ప్రసాద్ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ ,బాలాజీ ప్రభాకర్ రెడ్డి ,లింగయ్య వినోద్ కుమార్ ,ఓరుగంటి సంతోషి ,భవాని ,రజిత ,జ్యోతి ,వినోద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని నేటి నుండి ప్రచారజాతా

నవతెలంగాణ- దేవరకొండ

జిల్లా సమగ్ర అభివృద్ధికై ,జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని, తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలుపర్చని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని, నేటి నుండి దిండి మండల కేంద్రం నుండి ఇంటింటికి సీపీఐ నినాదంతో ప్రచారజాతా నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి తెలిపారు.శనివారం స్థానిక పల్లాపర్వత్రెడ్డి భవనంలో జరిగిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోని వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యతకు, సమగ్రతను, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ రంగ సంస్థల విద్యాసానికి పాల్పడుతుందని విమర్శించారు.నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను, రిజర్వాయర్లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జినియాదగిరిరావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పి.కేశవరెడ్డి, ఎన్.రామస్వామి, జె.వెంకట్రాములు, వల్ల మల్ల ఆంజనేయులు, ఎండి.వహబ్, మల్లయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిడమనూరు

వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శోభన్బాబు అన్నారు.శనివారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో గ్రామానికి చెందిన సీఐ నూకల వేణుగోపాల్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా మంచిపనులూ చేస్తూ భాగస్వామ్యం కావాలని కోరారు.సీఐ వేణుగోపాల్రెడ్డి గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల శ్రీనివాస్, మండలకోఆప్షన్ సభ్యులు షేక్సలీంపాషా, గజ్జి శ్రీనివాస్,గజ్జి మధు, జంపుల రవి, శోభన్బాబు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి

కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి,యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీఆర్ఎస్ వెంపటి గ్రామఅధ్యక్షులు దేశబోయిన హరీష్యాదవ్ అన్నారు.శనివారం వెంపటి గ్రామంలో స్థానిక సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండగాని వీరస్వామి,మాజీ సర్పంచ్ తునికి సాయిలు,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు రచ్చనవీన్, గ్రామస్తులు ఎల్లయ్య, భిక్షం, మురళి, యాదవ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గోరంట్ల గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని గోరంట్ల గ్రామంలో శనివారం లయన్స్ క్లబ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పల్లెల జీవనాన్ని.. యాస, భాష, సంస్కృతి, ప్రేమలు, ఎడబాట్లు, మనస్పర్థలు, కట్టుబాట్లు, సంప్రదాయాలను కండ్లకు కట్టినట్టు చూపించిన బలగం సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువే. మట్టి తల్లి పులకరించేలా.. బంధాలను బలపరిచేలా ఎంతో అద్భుతంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని అందరూ చూసి కంటతడి పెట్టని వారు లేరు. చిన్న చిన్న గొడవలతో విడిపోయిన పేగు బంధాలను తిరిగి ఒక్కటి చేస్తోంది బలగం. చిన్ననాటి గుర్తులను గుర్తుచేస్తూ కన్నీళ్లు పెట్టిస్తోంది.ఇంత మంచి మూవీని మన బలగం మధ్య కలిసి చూడాలన్న ఆకాంక్ష ఈ ప్రదర్శన ఏర్పాటుకు కారణమైంది. అన్నారు. ఈ దృశ్యకావ్యాన్ని అందించిన దర్శకులు వేణు, నిర్మాత దిల్ రాజు, నటీనటులు, ఇతరులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జలగం బలగంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మొదటగా డ్యాన్స్ ప్రోగ్రాం నిర్వహించి ఫస్ట్, సెకండ్ ప్రైజెస్ మెమెంటోలు ఇచ్చారు.అనంతరం సినిమాను ప్రదర్శించారు.గ్రామప్రజలు, పరిసర ప్రాంత తండావాసులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.హృదయపూర్వకంగా ప్రతి ఒక్కర్ని ప్రేమతో జలగం రామచంద్రన్గౌడ్ ఉషారాణి ఆహ్వానించారు.అనంతరం సినిమా వేయించిన జలగంరామచంద్రన్, లయన్స్ క్లబ్ వారికి గ్రామసర్పంచ్, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయితశ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్కుమార్, సభ్యులు లక్ష్మణ్, గణేష్, గ్రామ సర్పంచ్ గంధసిరినర్సయ్య, గంధసిరిఎల్లయ్య, గంధసిరిసోమయ్య, గంధసరివెంకన్న, ఎల్లగౌడ్, రమేష్, మహేష్, నరేష్, సైదులు, జలగం మహేష్, ఉదయ్కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల పక్షపాతి కేసీఆర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు శనివారంఉదయం భువనగిరి రోడ్డులో గల మల్లన్న గుట్ట దగ్గర ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య సింగిల్ విండో చైర్మెన్ సుంకరి మల్లేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు జిట్ట పద్మ బొందయ్య, బెల్లి సత్తయ్య, కనకదుర్గ దేవస్థానం చైర్మెన్ షీలా సత్యనారాయణ ,సిలివేరు శేఖర్ ,చింతగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



యువకుడు ఆత్మహత్య

- పోలీసుల దెబ్బలతోనే చనిపోయాడంటూ గ్రామస్తులు ఆందోళన



నవతెలంగాణ-చండూర్

పోలీసుల దెబ్బలుతోని యువకుడు చనిపోయాడు అంటూ చండూరు మండల లోలోని తాస్కానిగూడెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... తాస్కాని గూడెం గ్రామానికి అబ్బనబోయిన శివ(26) డిగ్రీ పూర్తి చేసుకొని ఇంటి వద్దనే ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయికి స్నేహంగా ఉంటున్నాడని ఆమె తల్లిదండ్రులు ఈనెల 7న నల్గొండలోని షీ టీం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. షీ టీం పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి భౌతికంగా దిగారని , పోలీసులు మళ్లీ పోలీస్ స్టేషన్ రావాలని బెదిరించడంతో మనస్తాపన గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ ఓ హాస్పిటల్ లో శుక్రవారం మృతి చెందాడు.

మృతదేహంతో ధర్నా..

అబ్బున పోయిన శివ(26) మృతికి కారణమైన అమ్మాయి ఇంట్లో మృతదేహాన్ని వేయడానికి వస్తున్న అంబులెన్స్ ను రోడ్డుపై పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులకు,గ్రామస్తులకు తోపులాట జరిగింది. కొందరు పోలీసులపై కారం చల్లారు. దీనితో గ్రామస్తులకు, పోలీసులకు పరిస్థితి తీవ్రంగా మారింది. పోలీసుల దెబ్బలతో చనిపోయాడు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత సేపు తర్వాత అమ్మాయి ఇంట్లోకి మృతదేహాన్ని తీసుకెళ్లి ధర్నా చేశారు. తమకు న్యాయం జరిగేదాకా ధర్నా విరమించబోమని తెలిపారు. సంఘటనా స్థలం వద్ద చండూరు సీఐ అశోక్ రెడ్డి, మునుగోడు, కనగల్ ఎస్సైలు, మహిళా పోలీసులు ఉన్నారు.

బాల వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

పట్టణకేంద్రంలో బాల వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం శనివారం దేవాలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన స్వామివారి కళ్యాణోత్సవంలో దాదాపు 50 మంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నల్లగొండ పట్టణానికి చెందిన బొంతల శంకర్, నాగరాణి దంపతులు దాదాపు300 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి సభ్యులు తోర్పు నూరి రాధమ్మ, వెంకటేశం, మల్లేశం, కోనూరి నాగమయ్య, అంజయ్య, రామగిరి రామారావు, చేరుపెల్లి రఘునాథం, బత్తుల శివ, ముచ్చ పోతుల పవన్ కుమార్, ఈర్ల మహేందర్, నాగుల సాయి వరుణ్, కోడిదల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండరూరల్

నల్గొండ నియోజకవర్గంలో వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకి ఆర్థిక సహాయం ఇస్తూ అండగా ఉంటున్నా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్పిల్లి రామరాజు యాదవ్ హామీ ఇచ్చారు. ఈ రోజు మొత్తం మూడు కుటుంబాలకి 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత సైదులు కౌన్సిలర్ ధనలక్ష్మి శ్రీనివాస్ గణేష్ రమేష్ బిక్షం నాగరాజు వెంకన్న పరమేష్ పిచ్చయ్య సుందర్ కిరణ్ కులదీప్ ఆదిత్య సోను దీపక్ దుర్గ ప్రసాద్ ఆదర్శ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానికఎమ్ ఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ ముందు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు ఆరవ వార్డు కౌన్సిలర్ పందిరి గీత ,చిట్యాల మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెరె టిపల్లిహనుమంతు , చిట్యాల టౌన్ అధ్యక్షులు వాసా విద్యాసాగర్, వాసవి క్లబ్ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా , శివాలయం చైర్మెన్ రంగా వెంకన్న , కనకదుర్గ చైర్మెన్ షీలా సత్యనారాయణ, వాసవి క్లబ్ కార్యదర్శి మేడిశెట్టి ఉమా శంకర్ , కోశాధికారి ఇమ్మడి వెంకటేశ్వర్లు గుప్త , తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొహిబిషనరీ నాలుగేండ్లు పూర్తి అయ్యిందని, తమను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారంకలెక్టర్ పమేలాసత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపిక కావడం గర్వకారణం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఎన్జీ కళాశాల విద్యార్థి డి.రవి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఘనశ్యామ్ అన్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎం.ఏ. తెలుగు పూర్తి చేసిన విద్యార్థి డి.రవి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపిక అయిన సందర్భంగా తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఘనశ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింతగా రాణిస్తూ మంచి ఉపాధిని పొందడమే కాకుండా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు డాక్టర్ వి.వి. సుబ్బారావు, డాక్టర్ ఎన్. దీపిక,ఎన్. లవేందర్ రెడ్డి, డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్, జి.గోవర్ధనగిరి,ఎం. లింగస్వామి,డి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 47 రోజులుగా నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం నిరవధిక దీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష చేస్తున్న పేద ప్రజలకు జనసేన పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధి అయినా, రాష్ట్రాభివృద్ధి అయినా, నియోజకవర్గ అభివృద్ధి అయినా పేదరిక నిర్మూలన జరిగినప్పుడేనన్నారు. స్థానిక నాయకులు, అధికారులు పేద ప్రజల తరఫున ఆలోచించి వారికి ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు అందే వరకు జనసేన పార్టీ వారికి తోడుగా ఉంటుందన్నారు. అనంతరం నిరుపేద సంఘానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను,సాయిచరణ్, దాసరి వాసు, వెంకట్,వెంకన్న, చందు, సందీప్, తరుణ్, పవన్, కళ్యాణ్, జనసేన సైనికులతో పాటు నిరుపేద సంఘ సభ్యులు వాసపల్లయ్య,కర్నాకర్, హుస్సేన్, లక్ష్మమ్మ, తాళ్లూరి రంగయ్య, దుర్గమ్మ, సత్తమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక జల్లెడలో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-నాగారం

ఇసుక జల్లెడలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నాగారం మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బొబ్బిలి శివకుమార్ గృహనిర్మాణ పనుల నిమిత్తం ఎలక్ట్రిక్ మిషన్ మిషన్‌తో ఇసుక పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు తల జల్లెడకు మిషన్‌కు మధ్యలో ఇరుక్కుపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు,కూతురు ఉన్నారు.



ప్రభుత్వ వైద్యసేవలు ప్రతిఒక్కరికి అందేలా చూడాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ వైద్య సేవలు ప్రతి పౌరునికి అందేలా చూడాలని సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డిలు ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి సూచించారు శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలలో ప్రతి మూడవ శనివారం జరిగే జన ఆరోగ్య సమితి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు వడ దెబ్బ తగిలినప్పుడు ఓఆర్ఎస్ ఇలాంటి మెడిసిన్ ను ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు . వడదెబ్బ లక్షణాలను, తగిన జాగ్రత్త చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు, ఆరోగ్య కేంద్రానికి కావలసిన మౌలిక సదుపాయాలు అయిన మెడికల్ టెస్ట్ పరికరాలు ,న్యూట్రిషన్ ఫుడ్ ను నిలువచేసే గది ఇతర సౌకర్యాల కల్పించడం కోసం శక్తి మేరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరుద్దీన్, మండల వైద్య అధికారిని ఆశ్రిత ,ఎంపీపీ శశికళ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజులత ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ నాల్గో వార్డులో ఇఫ్తార్‌విందు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో ఉన్న ఆయేషా మసీదులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య రంజాన్ ఉపవాసాల సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి , కేతేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్ , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , వంటెపాక సతీష్ , పందిరి సతీష్ , మాచర్ల నరేష్ మరియు మసీదు కమిటీ సభ్యులు , మతపెద్దలు పాల్గొన్నారు.



పేద ముస్లిములను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నకిరేకల్

మైనార్టీల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాంప కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పగడపు నవీన్ రావు, మైనార్టీ నాయకులు జాఫర్, అమీర్ భాష, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ తెలుగుప్రతులు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక తెలుగులో క్లుప్తంగా ప్రచురించిన భారత రాజ్యాంగం ప్రతులను టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, కేతేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు ఎండి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , దీకొండ ధనమ్మ , తిరుపతమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక నక్షత్ , నర్సింగ్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

గొంతులు తడుపుతున్న జనమైత్రి ఫౌండేషన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డలోని కబరస్తాన్, శ్మశానవాటికలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం జనవరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లటి మంచినీళ్లు ఎనర్జీ డ్రింక్స్ అందజేశారు. మండుటెండలు సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇంత వేడిలో వారికి దాహార్తిని తీరుస్తున్నట్లు జనమైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగులసందీప్, సంజీవరెడ్డి, యాదగిరి, జానీబాబా, శ్రీనివాస్‌రెడ్డి, రషీద్, సుబ్రమణ్యం, సాయి, మున్సిపల్ వెంకటరమణ, జవాన్లు సాథిక్, శేఖర్‌రెడ్డి, విజయ్‌చందర్, సైదులు, శ్రీను, రాజేందర్, సమా మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదంటూ మహిళల నిరసన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం కారణంగా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చోటు దక్కలేదని కొందరు మహిళలు మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం ఎలక్ట్రికల్ దుకాణం ముందు బైటాయించారు . అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని ఆరోపించారు. పై విషయంపై బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేశంను వివరణ కోరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో సిపిఐ ఎం , కాంగ్రెస్ ,బీఎస్పీ , సీపీఐ, టీడీపీ, బీజేపీ పార్టీలు అఖిలపక్ష పార్టీల మాదిరిగానే తను వ్యవహరించానని, మహిళలు చేస్తున్న ఆరోపణలకు తమకు సంబంధం లేదని తెలిపారు. ఎంపిక విషయంలో అధికారులదే తుది నిర్ణయమని చెప్పారు. కొందరు కావాలనే తన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, మానుకోవాలని కోరారు. స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసన తెలుపుతున్న మహిళలను, మహిళా పోలీసులతో , పోలీస్ స్టేషన్ తరలించారు.

